సీఎం గారూ.. ఇంకెన్ని చావులు చూస్తారు?

- ఆటోడ్రైవర్లవి ఆత్మహత్యలు కావు.. కాంగ్రెస్ హత్యలు
- టీఏటీయూ ఆటో యూనియన్ నేత వేముల మారయ్య ఆగ్రహం
- స్వామి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 14 (నమస్తే తెలంగాణ): ఆటోడ్రైవర్లవి ఆత్మహత్యలు కావని, అవి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలు అని టీఏటీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి కోల్పోయి బతకడమే కష్టంగా మారటంతో ఆటోడ్రైవర్లకు చావే దిక్కు అవుతున్నదని వాపోయారు. ఇంతమంది డ్రైవర్లు చనిపోతున్నా సీఎం రేవంత్‌రెడ్డికి ఉలుకూపలుకూ లేదని ధ్వజమెత్తారు. గురువారం నాచారంలో వేముల మారయ్య మీడియాతో మాట్లాడుతూ.. నిజామాబాద్‌కు చెందిన ఆటోడ్రైవర్ స్వామి దంపతుల మరణానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకాన్ని తాము వ్యతిరేకించటం లేదని, ఉపాధిని దెబ్బతీయకుండా భరోసా కల్పించాలని కోరుతున్నామని తెలిపారు. ఆటోడ్రైవర్లకు ఎలాంటి సాయం అందిస్తామన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వటం లేదని మండిపడ్డారు. తమను పట్టించుకోకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో ఆటోడ్రైవర్ల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆటోడ్రైవర్ల సమస్యలపై రిపోర్ట్ కూడా అందించామని, ఇప్పటికీ దానిపై ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. తక్షణమే ఆటోడ్రైవర్లకు న్యాయం చేసే కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో షాతం రమేశ్, సాయి కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటోకార్మికుల మరణాలకు చలించని సర్కార్

- కార్మికులెవరూ ఆత్మహత్యకు పాల్పడవద్దు
- మాజీ మంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): ఆటోకార్మికుల మరణాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించకపోవడం బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఆటోకార్మికులు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడకూడదని ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. 'ఆటో నడపటం లేదని మనస్తాపంతో, బతుకు భారమై భార్యతో సహా, ప్రాణాలు కోల్పోయిన ఆటో సోదరుడి హృదయ విదారక ఘటన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించకపోవడం బాధాకరం. తల్లి, తండ్రిని కోల్పోయి, అనాథగా మారిన ఆ బిడ్డ భవిష్యత్తుకు ఎవరు బాధ్యత వహిస్తారు ? ఎవరు భరోసా ఇస్తారు? నిజామాబాద్‌లో జరిగిన ఈ ఘటన పై ప్రభుత్వం తక్షణం స్పందించి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. రాష్ట్రంలో వరుసగా ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకొంటున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. నిర్లక్ష్యం వీడి, ప్రభుత్వం వెంటనే ఆటో డ్రైవర్ల జీవన సమస్యకు పరిష్కారం చూపాలి. రూ. 12 వేల భృతి ప్రకటించాలి. ఆటో సోదరులు ధైర్యంగా ఉండాలి. తొందరపాటు చర్యలకు పాల్పడవద్దు' అని కోరుతూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

ఆర్డ్‌నెన్స్ ఫ్యాక్టరీ మెదక్ (AVNL యూనిట్)

ఎద్దుమైలారం, సంగారెడ్డి జిల్లా , తెలంగాణ-502205

షాపుల బహిరంగ వేలం ప్రకటన

No.69001/OFMK/IMS-HR/SHOPS/2024 **తేది: 14-03-2024**

OFMK ఎస్టేట్, ఎద్దుమైలారం వద్ద దిగువ షాపులు ఖాళీగా ఉన్నవి మరియు అవి మీరు ఎంపిక చేసుకున్న వ్యాపారం నిర్వహించుకొనుటకు 5 సంవత్సరాల కాలానికి బహిరంగ వేలంలో కేటాయించబడును (OFMK ఆమోదానికి లోబడి). బిడ్డింగు **20-03-2024న ఉ. 10.30 గం.కు** పరిపాలన భవనం నందు నిర్వహించబడుతుంది.

షాపు నం.లు	సైజు	లొకేషన్	బయానా రూ.
06,09,11,12,17&20	3.17x36 Mtrs	మార్కెట్ కాంప్లెక్స్ ఏరియా	20,000/-
24	104.898 Sq.Mtrs	మార్కెట్ కాంప్లెక్స్ ఏరియా	20,000/-
26	3.17x36 Mtrs	ఓల్డ్ టైప్-II ఏరియా	20,000/-
27 & 28	3.17x36 Mtrs	గ్రీన్ టైప్-II ఏరియా	20,000/-
29 & 30	3.17x36 Mtrs	టైప్-III ఏరియా	20,000/-
32	3.17x36 Mtrs	టైప్-IV ఏరియా	20,000/-
38	5x3 Mtrs	కమ్యూనిటీ హాల్ వెనుకవైపు	15,000/-
39	పాన్ డబ్బా	ఓల్డ్ టైప్-II, T/M స్కూల్ దగ్గర	15,000/-
40	పాన్ డబ్బా	టైప్-I ఏరియా, మందిర్ దగ్గర	15,000/-
75 & 76	32 Sq. Mtrs	అడ్మిన్ సర్కిల్ దగ్గర	20,000/-

పాల్గొనదలచిన వారు బహిరంగ వేలంలో పాల్గొనుటకు ఐడెంటిటీ ప్రూఫ్ కాపీ (ఆధార్) మరియు SBI నుండి **"Chief General Manager, OFMK (AVNL), Yeddumailaram"** పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అట్టి డిడి ఒక షాపుకు మాత్రమే చెల్లుబాటవుతుంది. గెలుపొందిన బిడ్డర్లు 10 రెట్లు బిడ్డింగ్ మొత్తాన్ని మరియు మొత్తం అమౌంట్‌లో 10%కి బ్యాంక్ గ్యారంటీని డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. బిడ్డరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం మరియు బ్యాంక్ గ్యారంటీ చెల్లించి కేటాయించబడిన తేదీ నుండి 15 రోజుల కాలంలోగా వెంటనే షాపును పొందాల్సి ఉంటుంది.

గమనిక: ఏ సమయంలోనైనా ఏదైనా బిడ్డింగ్ లేదా ఎంచుకున్న వ్యాపారాన్ని అంగీకరించు లేదా రద్దుచేయు హక్కు OFMK మేనేజ్‌మెంట్‌కు కలదు.

సం/- (ఎం. రచ్చయ్య స్వామి)
అసిస్టెంట్ వర్క్స్ మేనేజర్/IMS
చీఫ్ జనరల్ మేనేజర్ తరపున

కరెంట్ కాటుకు మరో రైతు మృతి

నారాయణ లింగారెడ్డి

పెన్‌పహాడ్, మార్చి 14 : విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని నాగులపహాడ్‌లో గురువారం జరిగింది. నారాయణగూడేనికి చెందిన నారాయణ లింగారెడ్డి (55) నాగులపహాడ్ రెవెన్యూ శివారులోని తన వ్యవసాయ బావి మోటర్‌కు అంతరాయం ఏర్పడటంతో దానికి సంబంధించిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్-ఆన్ చేయబోయాడు. ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన హెచ్‌టీ బ్లేడ్స్ వద్ద తీగలు మెలితిరిగి ఉండటంతో ఆన్ ఆఫ్ రాడ్‌కు వేలాడుతున్న తీగలు తగలడంతో లింగారెడ్డి విద్యుత్తు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పొలం దగ్గరికి వెళ్లిన లింగారెడ్డి రాత్రి అవుతున్నా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విగతజీవిగా పడి ఉన్నాడు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల రైతులు ఆరోపించారు. లింగారెడ్డికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

పొలానికి పెట్టిన విద్యుత్తు కంచెతో యువ రైతు బలి

అక్షయ్ (ఫైల్)

తాంసి, మార్చి 14: ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన యువరైతు మల్లెల అక్షయ్ (29) విద్యుత్తు షాక్‌తో మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మల్లెల దివాకర్-రుక్మాబాయి దంపతులు తమకున్న ఐదెకరాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారుడు అక్షయ్‌కి 18 నెలల క్రితమే పెండ్లయింది. పది రోజుల క్రితమే కూతురు కూడా పుట్టింది. కాగా.. అక్షయ్ వ్యవసాయంతోపాటు పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మక్క చేనును అడవి పందుల బెడద నుంచి కాపాడుకోవడానికి విద్యుత్తు తీగలు అమర్చాడు. గురువారం ఉదయం చేనులో తన తండ్రి దివాకర్‌తో పనిచేసే క్రమంలో ప్రమాదవశాత్తు అమర్చిన కరెంటు తీగలు తగిలాయి. దీంతో అక్షయ్ విద్యుత్తు షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శివరాం తెలిపారు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం

1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068,
ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో: అమరావతి వద్ద (ప్రారంభ అధికారపరిధి)
కంపెనీల చట్టం, 1956 విషయంలో
M/s. పయోనీర్ అల్లాయ్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) **విషయంలో**
కంపెనీ పిటిషన్ నం. 171/2011

ఇ-వేలం ద్వారా అసెట్లు/ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం, అమరావతి వద్ద తేది: 07.02.2024 గల ఉత్తర్వులు ప్రకారం, కాగోరు కొనుగోలుదారులు నుండి **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదిక''**పై కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క దిగువ అసెట్లు/ఆస్తులు అమ్మకానికి సంబంధించి ఇ-టెండర్లు కోరబడుచున్నవి.
అసెట్లు/ఆస్తులు, రిజర్వు ధర, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం యొక్క వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

అసెట్లు/ఆస్తుల యొక్క లాట్ నం. మరియు వివరణ	రిజర్వు ధర (రూ.లక్షలలో)	బయానా (EMD) (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ.లక్షలలో)
లాట్ నం.1: తమిళనాడు, తిరువళ్లూర్ జిల్లా, పాప్పన్‌కుప్పం మరియు కరుంబుకుప్పం గ్రామ పరిధులలోని, గుమ్మిడిపూండి, SIPCOT ఇండస్ట్రియల్ కాంప్లెక్స్, ప్లాట్ నం. B-39 వద్దగల ఫ్యాక్టరీ ఆవరణ యందు కాంపౌండ్ గోడతోపాటు భవనాలతో కలుపుకుని ఎ. 6.00 సెంట్లు విస్తీర్ణపు లీజ్‌హోల్డ్ భూమి.	841.00	84.10	2.00
లాట్ నం.2 : ప్లాంట్ & మెషినరీ [(a) మెయిన్ ప్లాంట్ ప్రొడక్షన్ మెషినరీ: శాండ్ రికవరీ & రిక్లమేషన్ యూనిట్; ఇండక్షన్ ఫర్నేస్; మౌల్డింగ్ & ఫెట్లింగ్ మెషిన్స్; కపోలా ఫర్నేస్; శాండ్ ప్లాంట్స్ & డ్రైయింగ్ మెషిన్; శాండ్ ముల్లర్ మెషిన్ ; మౌల్డింగ్ బాక్సెస్ ; హ్యాండ్లింగ్ సిస్టమ్స్; మెటల్ హ్యాండ్లింగ్ సిస్టమ్స్, క్రేన్స్, ప్యాట్రన్ మేకింగ్ & మెయిన్‌టెనెన్స్ మెషినరీ మరియు ఇతర మెషిన్లుతో సహా మొ.వి. (b)యుటిలిటీస్ & సర్వీసెస్: ట్రాన్స్‌ఫార్మర్స్, DG సెట్స్, ఎయిర్ కంప్రెసర్స్, ఎలక్ట్రికల్ ప్యానల్స్ & కేబుల్స్ మరియు ఇతర ఐటమ్స్‌తోపాటు మెషినరీ మొ.వి. (c) ఫిక్స్చర్స్, టూల్స్ & ఇతర ల్యాబ్ ఇన్‌స్ట్రుమెంట్స్/ ఐటమ్స్ మొ.వి. (d) వెహికిల్స్ (ట్రాక్టర్స్ & జీప్); మరియు (e) ఇతర సకలవిధ ఎక్విప్‌మెంట్స్ & మెషినరీ].	82.26	8.23	0.40
లాట్ నం.3 : లాట్ నం. 1 మరియు లాట్ నం.2లో తెలిపిన కన్సాలిడేటెడ్ మరియు కాంపోజిట్ అసెట్లు/ఆస్తుల మొత్తం.	923.26	92.33	2.40

గమనిక: i) 01.04.2024 & 02.04.2024 **తేదీలలో ఉ.** 11.00 **గం. నుండి సా.** 5.00 గం.మధ్య తమిళనాడు, తిరువళ్లూర్ జిల్లా, పాప్పన్‌కుప్పం మరియు కరుంబుకుప్పం గ్రామ పరిధులలోని, గుమ్మిడిపూండి, SIPCOT ఇండస్ట్రియల్ కాంప్లెక్స్, ప్లాట్ నం. B-39 వద్ద గల పై అసెట్లు/ఆస్తులను తనిఖీ చేసుకోవచ్చు.
ii) ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు టెండరుదారులు **అఫీషియల్ లిక్విడేటర్ అకౌంట్** అనగా **"EMD ACCOUNT", కరెంట్ అకౌంట్ No.0207002100146966, పంజాబ్ నేషనల్ బ్యాంక్, టూప్ బజార్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్, IFS కోడ్: PUNB0020700**లో RTGS/NEFT విధానం ద్వారా (లేదా) హైదరాబాద్ వద్ద చెల్లింపయ్యేలా **"THE OFFICIAL LIQUIDATOR"** పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా **రూ.** 2,000/- **(రూపాయలు రెండు వేలు మాత్రమే)** ప్రతి లాట్‌కి వాపసు ఇవ్వబడని మరియు సరుబాటు చేయబడని ఇ-వేలం పార్టిసిపేషన్ రుసుము మరియు పైన తెలిపిన **బయానా మొత్తం (వడ్డీ లేదు)** చెల్లించాల్సి వుంటుంది . పార్టిసిపేషన్ రుసుము మరియు బయానా మొత్తం డిపాజిట్ చేయుటకు ఆఖరి తేది 18.04.2024**న సా.** 4.00 గం. **వరకు.** మరియు మద్దతు డాక్యుమెంట్లుతో పాటు ఆన్‌లైన్ ఆఫర్ /బిడ్ ఫారం దాఖలు చేయుటకు ఆఖరి తేది 19.04.2024**న మ.** 3.30 గం.**వరకు.**
iii) టెండరుదార్లు వెబ్‌సైట్: https://ol.auctiontiger.net ద్వారా తమ ఆన్‌లైన్ ఆఫర్ దాఖలు చేయాలి. అఫీషియల్ లిక్విడేటర్ వారు ఇంటర్నెట్ కనెక్టివిటీ సమస్య, నెట్‌వర్క్ సమస్య, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మరియు అటువంటి ఇతర కారణాలకు బాధ్యత వహించరు.
iv) ఇ-వేలం గురించి వివరాలు/ సహాయం/విధానం/ఆన్‌లైన్ శిక్షణ కొరకు కాగోరు బిడ్డర్లు **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)** కస్టమర్ కేర్ నంబర్‌పై సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవచ్చును. **మొబైల్ నం. +91 9722778828.**
v) ఇ-వేలం వెబ్‌సైట్ https://ol.auctiontiger.net ద్వారా ఇ-వేలం అమ్మకం పూర్తి అయ్యేముందు చివరి నిమిషంలో బిడ్ వేయబడితే ప్రతిసారీ 10 నిమిషాల ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్‌తో 23.04.2024**న ఉ.** 11.30 **గం. నుండి మ.** 2.30 **గం.** మధ్య నిర్వహించబడుతుంది.
vi) అమ్మకం గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం, అమరావతి యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది. అఫీషియల్ లిక్విడేటర్ మరియు గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం ఎటువంటి కారణాలు తెలుపకుండా ఏదైనా ఆఫర్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు వారి హక్కులు కలిగి ఉన్నారు.
vii) కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో ఆసక్తి కలిగిన సెక్యూర్డ్ క్రెడిటార్స్/ అన్‌సెక్యూర్డ్ & ప్రిఫరెన్షియల్ క్రెడిటార్స్/ కంట్రిబ్యూటర్స్/ కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వ అథారిటీలు/సంస్థలు మరియు అన్ని ఇతర పార్టీలకు నోటీసుగా ఈ అమ్మకం ప్రకటనను పరిగణించవలెను.
viii) కాగోరు కొనుగోలుదారు ప్రతిపాదిత ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు ఏవైనా అవసరమైన వాటికి సంబంధించి తమకుతాము పూర్తిగా సంతృప్తి పడేందుకు ప్రకటన తేది నుండి పైన తెలిపిన తనిఖీ తేది వరకు ఏదైనా పని రోజున **మ.** 2.00 **గం. నుండి మ.** 3.00 గం.మధ్య అఫీషియల్ లిక్విడేటర్, హైదరాబాద్ వారి కార్యాలయాన్ని దర్శించి సంబంధిత భూమి డాక్యుమెంట్లను పరిశీలించుకోవచ్చు మరియు రెవెన్యూ/సంబంధిత అథారిటీల నుండి నేరుగా సంబంధిత రెవెన్యూ రికార్డులు/లొకేషన్ మ్యాప్ కూడా పరిశీలించుకోవచ్చు. భవిష్యత్‌లో దీనికి సంబంధించి ఏదైనా అభ్యంతరం ఉంటే, దానిని అఫీషియల్ లిక్విడేటర్ పరిగణించజాలరు.
ix) లాట్ నం.3 (లాట్ నం.1 & లాట్ నం.2 యొక్క కన్సాలిడేటెడ్ మరియు కాంపోజిట్) కొరకు తమ బిడ్ దాఖలు చేసిన బిడ్డర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
x) అమ్మకం నియమ నిబంధనలతోపాటు పై ఇ-వేలం యొక్క ఇతర వివరాలు వెబ్‌సైట్ https://ol.auctiontiger.netలో లభిస్తాయి.
xi) పై నియమ నిబంధనలను ఏ సమయంలోనైనా గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం/ అఫీషియల్ లిక్విడేటర్ ద్వారా సడలించవచ్చును/ రద్దు చేయవచ్చును/తదుపరిగా పేర్కొనవచ్చును.

సం/-
(U.K.సాహూ, ICLS)
అఫీషియల్ లిక్విడేటర్,
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్

తేది: 12.03.2024
ప్రదేశం: హైదరాబాద్

విద్యుత్తు సరఫరాను వెంటనే పునరుద్ధరించాం

మంత్రి కార్యక్రమంలో అంతరాయంపై ఎస్ఈ

కృష్ణకాలనీ, మార్చి 14: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మల్హార్ మండలంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు బుధవారం సాయంత్రం మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసే సమయంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించినట్టు భూపాలపల్లి విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ మల్సూర్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన 'మంత్రి శ్రీధర్ బాబుకు కరెంట్ కష్టాలు' కథనానికి ఎస్ఈ స్పందించారు. మంత్రి కార్యక్రమాలు దాదాపు మూడున్నర గంటలు కొనసాగినట్టు పేర్కొన్నారు. 3 కేవీ లైన్‌లో ఎర్త్ సమస్య తలెత్తడంతో 4 నిమిషాల్లో కరెంట్ సరఫరాను పునరుద్ధరించినట్టు తెలిపారు. విద్యుత్తు శాఖ సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తూ నాణ్యమైన విద్యుత్తును సరఫరాను అందజేస్తున్నట్టు వివరించారు.